ఫెదరర్ రికార్డును అధిగమించిన జోకో

లండన్: పురుషుల టెన్నిస్‌లో ప్రపంచ నెంబర్ వన్ ర్యాంకర్ నొవాక్ జోకోవిచ్.. స్విస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ పేరిట ఉన్న మరో రికార్డును అధిగమించాడు. ఏటీపీ టూర్స్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నెంబర్ వన్ ర్యాంకు సాధించిన అత్యంత పెద్ద వయస్కుడిగా జోకో నిలిచాడు. ప్రస్తుతం 36 ఏండ్ల నొవాక్.. వచ్చేనెలలో 37వ పడిలో పడతాడు. ఫెదరర్ 2018 జూన్ నాటికి 36 ఏండ్ల వయసులో మొదటి ర్యాంకులో ఉన్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డులకెక్కగా సెర్బియా స్టార్ దానిని అధిగమించాడు. ఇదిలాఉండగా మాంటెకార్లో ఓపెన్ మాస్టర్స్‌లో భాగంగా మంగళవారం జరిగిన తొలి రౌండ్‌లో జోకోవిచ్.. 6-1, 6-2 తేడాతో రొమన్ సఫియుల్లిన్ (రష్యా)పై అలవోక విజయం సాధించాడు.

మెయిన్ డ్రాకు అర్హత సాధించిన
మాళవిక, పాండా సిస్టర్స్

నేటి నుంచే ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్

నింగ్‌బో: చైనాలోని నింగ్‌బో వేదికగా బుధవారం నుంచి ప్రారంభం కాబోతున్న బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భాగంగా మంగళవారం ముగిసిన అర్హత రౌండ్ మ్యాచ్‌లలో భారత యువ షట్లర్లు మాళవిక బన్సోద్ (సింగిల్స్), పాండా సిస్టర్స్‌గా గుర్తింపు పొందిన రుతపర్ణ-స్వేతపర్ణ (డబుల్స్) మెయిన్ డ్రాకు అర్హత సాధించారు. మహిళల సింగిల్స్‌లో భాగంగా మాళవిక తొలి మ్యాచ్‌లో 21-18, 21-5 తేడాతో నురాని (యూఏఈ)ని ఓడించింది. ఆ తర్వాత 21-4, 21-5 తేడాతో ఉజ్బెకిస్తాన్ క్రీడాకారిణి సోఫియా జకిరోవాను మట్టికరిపించింది. తొలి రౌండ్‌లో మాళవిక.. దక్షిణ కొరియాకు చెందిన 50వ ర్యాంకర్ సిమ్ యుజిన్‌తో తలపడనుంది. డబుల్స్‌లో పాండా సిస్టర్స్.. 21-6, 21-6 తేడాతో బంగ్లాదేశ్ ద్వయం ఉర్మి అక్తర్ - నసిమా ఖాటూన్‌ను చిత్తు చేశారు. చైనా జంట షు జియాన్ ఝుంగ్ - యు జెంగ్‌లతో మీళ్లు తొలి రౌండ్‌లో తలపడతారు. బుధవారం నుంచి ఈ టోర్నీలో ప్రధాన మ్యాచ్‌లు జరుగనున్నాయి. పురుషుల సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్, లక్ష్య సేన్, శ్రీకాంత్, ప్రియాన్షులు బరిలోకి దిగనుండగా మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు, మాళవిక, ఆకర్షి కశ్యప్‌లు అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. పురుషుల డబుల్స్‌లో సాయి-కృష్ణ, అర్జున్-ధ్రువ్, హరిహరన్-రుబన్.. మహిళల డబుల్స్‌లో తనీషా-అశ్విని, ట్రీసా - గాయత్రి, పాండా సిస్టర్స్, సిమ్రన్-రితికాలు బరిలో ఉన్నారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆధ్య - సతీష్‌లు పోటీలో ఉన్నారు.

నాలుగేండ్ల తర్వాత పాక్ జట్టులోకి

కివీస్‌తో సిరీస్‌కు చోటు దక్కించుకున్న అమిర్, ఇమాద్

లాహోర్ : స్పాట్ ఫిక్సింగ్ కేసులో జైలుపాలై ఆ తర్వాత కొద్దిరోజుల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడిన పాకిస్తాన్ పేసర్ మహ్మద్ అమిర్ నాలుగేండ్ల తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఈనెల 18 నుంచి కివీస్‌తో జరగాల్సిఉన్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు అతడితో పాటు స్పిన్ ఆల్‌రౌండర్ ఇమాద్ వసీంలు పాక్ జట్టులో చోటు దక్కించుకున్నారు. అమిర్ 2020లో, ఇమాద్ 2023లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించినా ఇటీవలే ముగిసిన పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్‌ఎల్)లో నిలకడగా ఆడుతూ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని సెలక్షన్స్‌కు అందుబాటులో ఉన్నామని ప్రకటించడంతో సెలక్టర్లు వారికి అవకాశం కల్పించారు. అమిర్ ఎంపికపై విమర్శలు వెల్లువెత్తుతున్నా పాక్ సెలక్టర్లు మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ఈ సిరీస్‌తో పాక్ జట్టుకు బాబర్ ఆజమ్ తిరిగి సారథిగా వ్యవహరించబోతున్న విషయం విదితమే.

రైజర్స్ పంజా

తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి ఆల్‌రౌండ్ షో

పోరాడి ఓడిన పంజాబ్ కింగ్స్

హైదరాబాద్‌కు మూడో విజయం

ఐపీఎల్-17లో అభిమానులను మరో ఉత్కంఠ పోరు కట్టిపడేసింది. పంజాబ్ కింగ్స్‌తో ముల్లాన్‌పూర్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. బ్యాట్‌తో పాటు బంతితోనూ తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి వన్‌మెన్ షో తో మొదట భారీ స్కోరు సాధించిన హైదరాబాద్.. ఆ తర్వాత పంజాబ్‌ను విజయానికి 2 పరుగుల దూరంలో కట్టడి చేసింది. ఇటీవలే గుజరాత్ టైటాన్స్‌తో పోరులో ఓడిపోయే మ్యాచ్‌ను గెలిపించిన పంజాబ్ బ్యాటర్లు శశాంక్ సింగ్, అశుతోష్ శర్మలు గెలుపు కోసం చివరి బంతి దాకా పోరాడినా హైదరాబాద్‌దే పైచేయి అయింది.



నితీష్ (64)

ముల్లాన్‌పూర్: ఐపీఎల్-17లో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి ఆల్‌రౌండ్ షో తో సత్తాచాటడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ గెలుపు జోరు కొనసాగించింది. ముల్లాన్‌పూర్ వేదికగా ఆద్యంతం ఉత్కంఠగా ముగిసిన పోరులో 2 పరుగుల తేడాతో పంజాబ్‌ను చిత్తుచేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. నితీశ్ రెడ్డి (37 బంతుల్లో 64, 4 ఫోర్లు, 5 సిక్సర్లు), అబ్దుల్ సమద్ (12 బంతుల్లో 25, 5 ఫోర్లు) రాణించారు. పంజాబ్ బౌలర్ అర్ష్‌దీప్ నాలుగు వికెట్ల (4/29)తో వణికించాడు. ఛేదనలో పంజాబ్ ఆరంభంలో తడబడ్డా శశాంక్ సింగ్ (25 బంతుల్లో 46 నాటౌట్, 6 ఫోర్లు, 1 సిక్సర్), అశుతోష్ శర్మ (15 బంతుల్లో 33 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) పోరాడటంతో 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 180 పరుగుల వద్దే ఆగిపోయింది. బ్యాట్‌తో పాటు బంతితోనూ రాణించిన నితీశ్‌కే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

రైజర్స్ తడబాటు..

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్‌కు ఆరంభం లోనే ఎదురుదెబ్బలు తాకాయి. తొలి వికెట్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ (16), ట్రావిస్ హెడ్ (21)లు 3.2 ఓవర్ల లోనే 27 పరుగులు జోడించినా అర్ష్‌దీప్ సింగ్, సామ్ కరన్‌లు ఎస్ ఆర్‌హెచ్‌ను దెబ్బతీశారు. హెడ్‌ను అర్ష్‌దీప్ 4వ ఓవర్లో రెండో బంతికి ఔట్ చేశాడు. నాలుగో బంతికి మార్క్‌రమ్ పరుగులేమీ చేయకుండానే వికెట్ కీపర్ జితేశ్ శర్మకు క్యాచ్ ఇచ్చాడు. కరన్ ఐదో ఓవర్లో అభిషేక్ శర్మను బుట్టలో వేసుకోగా రాహుల్ త్రిపాఠి (11)ని హర్షల్ పటేల్ పెవిలియన్ చేర్చాడు.

నితీశ్ అదుర్స్..

10 ఓవర్లకు 66-4గా ఉన్న హైదరాబాద్.. పంజాబ్ ఎదుట 183 పరుగుల లక్ష్యాన్ని నిలిపిందంటే దానికి కారణం నితీశ్. హర్‌ప్రీత్ బ్రర్ వేసిన పదో ఓవర్‌లో 4,6 తో విధ్వంస రచనకు తెరతీసిన నితీశ్.. రబాడా, కరన్ ఓవర్లలోనూ బంతిని స్టాండ్స్‌లోకి పంపాడు. మరో ఎండ్‌లో అబ్దుల్ సమద్ అండతో అతడు మరింత రెచ్చిపోయాడు. బ్రర్ వేసిన 15వ ఓవర్లో అయితే అతడి విధ్వంసం తారాస్థాయికి చేరింది. రెండో బంతికి ఫోర్ బాదిన నితీశ్.. మూడో బంతికి సిక్సర్‌తో ఐపీఎల్‌లో తొలి అర్ధ సెంచరీని 32 బంతుల్లోనే పూర్తిచేశాడు. ఈ ఇద్దరి నాటుకొట్టుడుతో హైదరాబాద్ 11-16 ఓవర్ల మధ్య 80 పరుగులు రాబట్టింది. వీళ్ల దూకుడు చూస్తే ఒకదశలో హైదరాబాద్ 200 స్కోరు సాధించే దిశగా సాగినా హాఫ్ సెంచరీ తర్వాత నితీశ్ ఔట్ అవడం, సమద్ సైతం నిష్క్రమించడంతో 182 పరుగుల వద్దే ఆగిపోయింది.

మళ్లీ వాళ్లే..

భారీ ఛేదనలో పంజాబ్‌కూ ఆది నుంచే కష్టాలు చుట్టుముట్టాయి. కమిన్స్ రెండో ఓవర్లోనే బెయిర్ స్టో (0)ను క్లీన్‌బౌల్డ్ చేయగా ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన ప్రభ్‌సిమ్రన్ సింగ్ (4) భువనేశ్వర్ బౌలింగ్‌లో నితీశ్ రెడ్డి సూపర్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ధవన్ (14) సైతం భువీ వేసిన ఐదో ఓవర్లో స్టంపౌట్ అయ్యాడు. కరన్(22) ను నటరాజన్ పెవిలియన్‌కు సాగనంపాడు. సికందర్ రజాను ఉనద్కత్ ఔట్ చేశాడు. 91 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయినా పంజాబ్ శశాంక్ సింగ్, అశుతోశ్ లపై భారీ ఆశలు పెట్టుకుంది. అందుకు తగ్గట్టుగానే ఈ ఇద్దరూ హైదరాబాద్‌ను భయపెట్టారు. భువీ వేసిన 17వ ఓవర్లో శశాంక్ 3 ఫోర్లతో 17 పరుగులు రాబట్టాడు. నటరాజన్ 19వ ఓవర్లోనూ 10 పరుగులొచ్చాయి. చివరి ఓవర్లో పంజాబ్ విజయానికి 29 పరుగులు అవసరం కాగా.. ఉనద్కత్ 26 పరుగులిచ్చాడు.

సంక్షిప్త స్కోర్లు

హైదరాబాద్ : 20 ఓవర్లలో 182-9 (నితీశ్ 64, సమద్ 25, అర్ష్‌దీప్ 4/29, హర్షల్ 2/30) **పంజాబ్ :** 20 ఓవర్లలో 180-6 (శశాంక్ 46 నాటౌట్, అశుతోష్ 33 నాటౌట్, భువనేశ్వర్ 2/32, నటరాజన్ 1/33)

నితీశ్ శభాష్

ఆడుతున్నది రెండో ఐపీఎల్ సీజన్. 2023లో తుది జట్టులో చోటు దక్కకపోయినా ఈ సీజన్‌లో ఆడిన రెండో మ్యాచ్‌కే తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి సత్తా చాటాడు. రెండేండ్లుగా 'ఒక్క అవకాశం' కోసం వేచి చూసిన ఈ విశాఖ వాసి.. జట్టుకు అవసరమైన సమయంలో తెలుగోడి పవర్ చూపించాడు. ట్రావిస్ హెడ్, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, రాహుల్ త్రిపాఠి వంటి హార్డ్ హిట్టర్లు విఫలమైన ముల్లాన్‌పూర్ స్టేడియంలో నేనున్నానని హైదరాబాద్‌కు వన్‌మెన్ ఆర్మీలా నిలిచాడు. పంజాబ్ బౌలర్లు విజృంభిస్తున్న వేళ బ్యాటింగ్‌కు వచ్చిన 20 ఏండ్ల నితీశ్.. పరిస్థితులకు తగ్గట్టుగా ఆడాడు. మొదట బౌలర్లను అర్థం చేసుకున్న అతడు.. కుదురుకున్నాక బాదుడుకు గేట్లు ఎత్తేశాడు. హైదరాబాద్ టాపార్డర్‌ను వణికించిన పంజాబ్ బౌలర్లకు 'నా ముందు మీ ఆటలు సాగవు' అంటూ అదిరిపోయే రిటర్న్ గిఫ్ట్ ఇచ్చాడు. నితీశ్.. మొదటి 18 బంతుల్లో చేసినవి 14 పరుగులే. కానీ ఇది తుఫాను ముందు ప్రశాంతతే. అసలు కథ ఆ తర్వాతే మొదలైంది. తర్వాత 19 బంతుల్లో 50 పరుగులు రాబట్టాడు. ఇందులో 3 బౌండరీలు, 6 సిక్సర్లున్నాయి. మనోడి కొట్టుడుకు పంజాబ్ బౌలర్ హర్‌ప్రీత్ బ్రర్‌కు మైండ్ బ్లర్ అయిపోయింది. అతడు వేసిన 15వ ఓవర్లో 22 పరుగులు రాబట్టాడు. సిక్సర్‌తో ఫిఫ్టీ పూర్తిచేసిన నితీశ్.. అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రమాదకర బౌలర్లుగా ఉన్న రబాడా, కరన్‌లనూ వదల్లేదు. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన నితీశ్.. బంతితోనూ ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు వేసిన అతడు 33 పరుగులిచ్చి పంజాబ్ వికెట్ కీపర్ బ్యాటర్ జితేశ్ శర్మ వికెట్ తీశాడు. అంతేగాక భువనేశ్వర్ బౌలింగ్‌లో రన్నింగ్ క్యాచ్‌తో ప్రభ్‌సిమ్రన్ ఆట కట్టించాడు. చెన్నైతో మ్యాచ్‌లో 8 బంతుల్లో 14 పరుగులు చేసిన నితీశ్.. పంజాబ్‌తో మాత్రం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. రాబోయే మ్యాచ్‌లలోనూ నితీశ్ ఇదే ప్రదర్శన కొనసాగిస్తే సన్‌రైజర్స్ టీమ్‌లో తెలుగు ఆటగాళ్లు లేని కొరత తీర్చినట్టే..

హసరంగ స్థానంలో
విజయ్‌కాంత్

హైదరాబాద్: గాయం కారణంగా ఐపీఎల్-17కు దూరమైన శ్రీలంక స్టార్ స్పిన్నర్ వనిందు హసరంగ స్థానాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ భర్తీ చేసింది. హసరంగ స్థానంలో లంక యువ సంచలనం విజయ్‌కాంత్ వియస్కాంత్‌ను జట్టులోకి తీసుకుంది. మణికట్టు స్పిన్నర్ అయిన ఈ కుర్రాడు.. దేశవాళీ క్రికెట్‌లో అదరగొడుతున్నాడు. 33 టీ20 మ్యాచ్‌లలో 6.76 ఎకానమీతో 42 వికెట్లు సొంతం చేసుకున్న అతడిని రూ. 50 లక్షల కనీస ధరతో హైదరాబాద్ సొంతం చేసుకుంది.

రొనాల్డోపై రెండు మ్యాచ్‌ల నిషేధం



రియాద్: అల్ నసర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో తన వ్యవహార శైలి కారణంగా మరోసారి వార్తల్లో వ్యక్తిగా నిలిచాడు. సోమవారం అబుదాబి వేదికగా అల్ హిలాల్‌తో జరిగిన మ్యాచ్‌లో తనకు రెడ్ కార్డు చూపించిన రిఫరీపై దాడికి యత్నించిన అతడు రెండు మ్యాచ్‌ల నిషేధానికి గురయ్యాడు. సౌదీ సూపర్‌కప్ సెమీఫైనల్ మ్యాచ్ లో భాగంగా అల్ హిలాల్‌తో మ్యాచ్‌లో అలి అల్ బులైహిని 86వ నిమిషంలో మోచేతితో బలంగా నెట్టేసిన రొనాల్డోకు రిఫరీ రెడ్ కార్డ్ చూపించాడు. దీంతో ఆగ్రహంతో ఉన్న రొనాల్డో రిఫరీపైనా పిడిగుద్దులతో దాడి చేసేందుకు యత్నించాడు.

పాయింట్ల పట్టిక

జ	ఆ	గె	ఓ	ర	పా
రాజస్థాన్	4	4	0	1.12	8
కోల్‌కతా	4	3	1	1.52	6
లక్నో	4	3	1	0.77	6
చెన్నై	5	3	2	+0.66	6
హైదరాబాద్	5	3	2	+0.34	6
పంజాబ్	5	2	3	-0.19	4
గుజరాత్	5	2	3	-0.79	4
ముంబై	4	1	3	-0.70	2
బెంగళూరు	5	1	4	-0.84	2
ఢిల్లీ	5	1	4	-1.37	2

నోట్: జ:జట్లు, ఆ: ఆడినవి, గె: గెలిచినవి, ఓ: ఓడినవి, ర:రన్‌రేట్, పా:పాయింట్లు

లేచిపడ్డాయి..

- ఇంట్రా-డేలో సరికొత్త రికార్డుకు సూచీలు
- అమ్మకాల ఒత్తిడితో ఆఖర్లో పతనం

ముంబై, ఏప్రిల్ 9: దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడుకు మంగళవారం బ్రేక్ పడింది. నిజానికి ఉదయం ఆరంభంలో మదుపరుల కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో మొదలై సరికొత్త స్థాయిలను చేరిన సూచీలు.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడికి లోనై నష్టాలను మూటగట్టుకున్నాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 58.80 పాయింట్లు లేదా 0.08 శాతం దిగజారి 74,683.70 వద్ద నిలిచింది. అయితే అంతకుముందు ఒకానొక దశలో 381.78 పాయింట్లు పుంజుకొని 75,124.28 స్థాయిని తాకింది. దీంతో నయా ఇంట్రా-డే హై నమోదైంది. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 23.55 పాయింట్లు లేదా 0.10 శాతం తగ్గి 22,642.75 వద్ద ముగిసింది. ఇంట్రా-డేలో మాత్రం 102.1 పాయింట్లు పెరిగి 22,768.40కు చేరి ఆల్‌టైమ్ హై రికార్డును నెలకొల్పింది. కాగా, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతోనే జీవనకాల గరిష్ఠాల్లో ఉన్న సూచీలు పడిపోయాయని నిపుణులు ట్రేడింగ్ సరళిని విశ్లేషిస్తున్నారు. ఇక సెన్సెక్స్‌లో టైటాన్, రిలయన్స్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, విప్రో, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.47 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.15 శాతం చొప్పున క్షీణించాయి. రంగాల వారీగా కన్జ్యూమర్ డ్యూరబుల్స్, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, టెలీకమ్యూనికేషన్స్ షేర్లు డీలాపడ్డాయి.

ఓ లుక్కేయండి

రూ.30వేలలోపు అన్ని హంగులతో టాప్-10 ఆకర్షణీయ మొబైల్స్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ల యుగం నడుస్తోంది. 4జీ, 5జీ సేవలతో అందరికీ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాక స్మార్ట్‌ఫోన్లకు గిరాకీ బాగా పెరిగిపోయింది. బడ్జెట్ ధరల నుంచి ప్రీమియం రేట్ల వరకు లభిస్తున్న ఈ మొబైల్స్.. రకరకాల ఫీచర్లతో మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. అయితే సరసమైన ధరలకు అన్ని హంగులతో కూడిన మొబైల్స్ ఏమేమీ ఉన్నాయా? అన్న అన్వేషణను మొబైల్ ప్రేమికులు ఎప్పుడూ చేస్తూనే ఉంటారు. అలాంటివారి కోసమే ఈ సమాచారం. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో రూ.30,000లోపు ధరల్లో టాప్-10 మోడల్స్‌లో కొన్నింటి వివరాలివి. ఇంచుమించుగా 5000ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో కెమెరా, స్క్రీన్, ర్యామ్, స్టోరేజీలపరంగా అత్యుత్తమ మొబైల్స్ ఇలా ఉన్నాయి.

నథింగ్ ఫోన్ (2ఏ) 5జీ: బ్యాక్‌లో 50, 2, ఫ్రంట్‌లో 32 మెగాపిక్సల్‌తో కెమెరాలు, 6.7 అంగుళాల స్క్రీన్, 12జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీ; **ధర: 24,295**

ఐక్యూ జెడ్7 ప్రో 5జీ: బ్యాక్‌లో 64, 2, ఫ్రంట్‌లో 16 మెగాపిక్సల్ కెమెరాలు, 6.78 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ; **ధర: 23,999**

వివో వీ20 ప్రో: బ్యాక్‌లో 64, 8, 2, ఫ్రంట్‌లో 44, 8 మెగాపిక్సల్ కెమెరాలు, 6.44 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ; **ధర: 27,000**

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్20 ఎఫ్ఈ 5జీ: బ్యాక్‌లో 12, 8,12, ఫ్రంట్‌లో 32 మెగాపిక్సల్ కెమెరాలు, 6.5 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 8జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీ; **ధర: 26,999**

వన్‌ప్లస్ నార్డ్ 3 5జీ: బ్యాక్‌లో 50, 8, 2, ఫ్రంట్‌లో 16 మెగాపిక్సల్ కెమెరాలు, 6.74 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 16జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ; **ధర 28,999**

రియల్‌మీ 11 ప్రో 5జీ: బ్యాక్‌లో 100, 2, ఫ్రంట్‌లో 16 మెగాపిక్సల్ కెమెరాలు, 6.7 అంగుళాల కర్వ్‌డ్ విజన్ స్క్రీన్, 12జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ; **ధర: 27,999**

రెడ్‌మీ నోట్ 12 ప్రో 5జీ: బ్యాక్‌లో 50, 8, 2, ఫ్రంట్‌లో 16 మెగాపిక్సల్ కెమెరాలు, 6.67 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ; **ధర: 22,999**

ఒప్పో ఎఫ్25 ప్రో 5జీ: బ్యాక్‌లో 64, 8, 2, ఫ్రంట్‌లో 32 మెగాపిక్సల్ కెమెరాలు, 6.7 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 8జీబీ ర్యామ్, 256జీబీ స్టోరేజీ; **ధర: 25,999**

హానర్ 90: బ్యాక్‌లో 200, 12, 2, ఫ్రంట్‌లో 50 మెగాపిక్సల్ కెమెరాలు, 6.7 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 12జీబీ ర్యామ్, 512జీబీ స్టోరేజీ; **ధర: 29,999**

షియామీ 11 లైట్ ఎన్ఈ 5జీ: బ్యాక్‌లో 64, 8, 5, ఫ్రంట్‌లో 20 మెగాపిక్సల్ కెమెరాలు, 6.55 అంగుళాల ఎమోఎల్ఈడీ స్క్రీన్, 6జీబీ ర్యామ్, 128జీబీ స్టోరేజీ; **ధర: 28,999**

మెగా స్పెక్ట్రమ్ వేలం!

అమ్మకానికి కొత్త బ్యాండ్లు నూతన శ్రేణుల్లో 4,000 మెగాహెట్జ్

ఇండస్ట్రీ వర్గాలతో ట్రాయ్ సంప్రదింపులు

5జీ-6జీ, శాటిలైట్ గేట్‌వే లింక్స్‌కు వినియోగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: అత్యధిక ఫ్రీక్వెన్సీ స్థాయిలో మూడు కొత్త స్పెక్ట్రమ్ బ్యాండ్ల వేలానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధం కాబోతున్నది. ఈ మేరకు ఇటీవలే టెలికం రంగ రెగ్యులేటర్ ట్రాయ్.. భాగస్వాముల అభిప్రాయాలను కోరింది. ఇప్పటిదాకా 37-37.5 గిగాహెట్జ్, 37.5-40 గిగాహెట్జ్, 42.5-43.5 గిగాహెట్జ్ ఫ్రీక్వెన్సీ బ్యాండ్లలో స్పెక్ట్రమ్‌ను వేలం వేయలేదు. దీంతో వీటి ధర, పరిమాణం, చెల్లింపు విధానాలు, చెల్లుబాటు కాలం, కేటాయింపులకు సంబంధించిన నిబంధనలు తదితర అంశాలపై టెలికం సంస్థలతో ట్రాయ్ సంప్రదింపులు చేస్తున్నదని ఓ అధికారిక ప్రకటన విడుదలైంది. అంతా కుదిరితే ఈ కొత్త బ్యాండ్లలో ఏకంగా 4,000 మెగాహెట్జ్ స్పెక్ట్రమ్ వేలానికి వస్తుంది. భవిష్యత్తులో 5జీ, 6జీ మొబైల్ సర్వీసుల కోసం ఇది అందుబాటులో ఉంటుంది. 37-37.5 గిగాహెట్జ్ బ్యాండ్‌లోని రేడియో తరంగాలు మొబైల్ ఫోన్ సేవల కోసమే ఉంటుండగా, 37.5-40 గిగాహెట్జ్, 42.5-43.5 గిగాహెట్జ్ ఫ్రీక్వెన్సీ బ్యాండ్లలోని స్పెక్ట్రమ్.. మొబైల్ సర్వీసులతోపాటు, శాటిలైట్ గేట్‌వే లింక్స్‌కూ వాడనున్నారు.

66-71 గిగాహెట్జ్

ఇక అత్యంత ఫ్రీక్వెన్సీ కలిగిన 66-71 గిగాహెట్జ్ బ్యాండ్‌లోని స్పెక్ట్రమ్‌నూ వేలం వేయాలని టెలికం శాఖ కమిటీ చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే టెలికం సర్వీసులతో పాటు స్పేస్ అవసరాలకు ఇప్పటికైతే దీని అవసరం లేదన్న నిర్ణయానికి వచ్చిన కమిటీ.. దాని అమ్మకానికి సిఫార్సు చేయలేదని అంటున్నారు. మరోవైపు 37-37.5 గిగాహెట్జ్, 37.5-40 గిగాహెట్జ్, 42.5-43.5 గిగాహెట్జ్ ఫ్రీక్వెన్సీ బ్యాండ్లలో స్పెక్ట్రమ్ వేలంపై మే 2కల్లా అభిప్రాయాలను తెలపాలని టెలికం సంస్థలను ట్రాయ్ కోరింది. మే 16కల్లా కౌంటర్-కామెంట్లకు వీలున్నది. కాగా, ఈ ఏడాది జూన్ 6న మొబైల్ ఫోన్ సేవల కోసం మొత్తం 8 స్పెక్ట్రమ్ శ్రేణుల్లో కేంద్ర ప్రభుత్వం రేడియో తరంగాలను వేలానికి పెడుతున్న విషయం తెలిసిందే. కనీస ధర దాదాపు రూ.96,317 కోట్లు. 800, 900, 1,800, 2,100, 2,300, 2,500, 3,300 మెగాహెట్జ్ బ్యాండ్లతోపాటు 26 గిగాహెట్జ్ బ్యాండ్‌లో ఈ వేలం ఉంటుంది. ఇదిలావుంటే ఈసారి గెలిచిన బిడ్డర్లు 20 ఏండ్లపాటు స్పెక్ట్రమ్‌ను వినియోగించుకోవచ్చు. అంతేగాక ఇందుకు సంబంధించి 20 సమాన వాయిదాల్లో చెల్లింపులు చేసుకోవచ్చు. ఒకవేళ 10 ఏండ్లు దాటిన తర్వాత స్పెక్ట్రమ్ వద్దనుకుంటే దాన్ని సరెండర్ చేసే వెసులుబాటునూ టెలికం శాఖ బిడ్డర్లకు కల్పిస్తుండటం విశేషం.

వాణిజ్య

పేటీఎం సీఈవో సురీందర్ రాజీనామా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆంక్షలతో కొట్టుమిట్టాడుతున్న పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ బ్యాంక్ ఎండీ, సీఈవో సురీందర్ చావ్లా తప్పుకున్నారు. సోమవారమే ఆయన రాజీనామా చేసినట్టు మంగళవారం పీపీబీఎల్ తెలియజేసింది. ఇందుకు వ్యక్తిగత కారణాలను పేర్కొన్నది. గత ఏడాది జనవరిలో చావ్లా ఈ సంస్థలో చేరారు. కాగా, ఈ ఏడాది జనవరిలో.. నిబంధనల ఉల్లంఘన, నిర్లక్ష్య వైఖరికిగాను పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్బీఐ కొరడా ఝుళిపించిన విషయం తెలిసిందే. కస్టమర్లకు చెందిన ఖాతాలు, వ్యాలెట్లు, ఫాస్టాగ్స్, ఇతర సాధనాల్లో డిపాజిట్లు, టాప్‌అప్‌లను అంగీకరించరాదని ఆదేశించిన సంగతీ విదితమే.

గోల్డ్ రష్..

మరో రికార్డు స్థాయికి పసిడి ధరలు

తులం రూ.71,840

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9: బంగారం ధరలు రికార్డు స్థాయిలోనే పరుగులు పెడుతున్నాయి. వరుసగా రెండోరోజూ దేశ రాజధానిలో సరికొత్త స్థాయిలను అందుకున్నాయి. మంగళవారం స్పాట్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు మరో రూ.140 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా రూ.71,840ని తాకింది. హైదరాబాద్‌లో తులం రూ.110 పుంజుకొని రూ.71,730గా ఉన్నది. 22 క్యారెట్ పసిడి విలువ కూడా రూ.100 అందుకుని రూ.65,750గా నమోదైంది. మరోవైపు కిలో వెండి ధర ఢిల్లీలో రూ.500 ఎగిసి రూ.84,500 పలికింది. ఇది లావుంటే అంతర్జాతీయ